
నేటి దినపత్రిక
సూర్య ఆదివారం
www.suryaa.com
25 జూన్ 2017

వస్తున్నాయ్.. వస్తున్నాయ్.. జగన్నాథ్ రథ చక్రాల్!





లోపలి పేజీల్లో...



2వ పేజీలో సెటైర్

7వ పే... ంజి



10 వ పేజీలో అలనాటి తారలు

చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు

అధికారులు అవినీతిలో రాజకీయనాయకులను మించిపోతారన్న గోవా సీఎం వ్యాఖ్యలపై కామెంట్ ప్లీజ్!

అవినీతికి పాల్పడడం తప్పు. అది అధికారులా? రాజకీయ నాయకులా? అన్నది ముఖ్యం కాదు. కాకపోతే గోవా సీఎం వ్యాఖ్యల్లో రెండు నగ్నసత్యాలు దాగున్నాయి. రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారన్నది అందులో ఒకటి. అధికారులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన అధికారాలను పాలకులు ఇవ్వడం లేదన్నది రెండోది. అంటే పాలకులు అధికారులను తమ చెప్పుచేతుల్లో పెట్టుకుని, తమ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్న నిజాన్ని పరోక్షంగా గోవా సీఎం అంగీకరించారు. ఇది అందరికీ తెలిసిందే. కాని ఎవరు ఇలా బహిరంగంగా చెప్పలేదు.ఆయన చెప్పారు అంతే తేడా. ఒక్కటి మాత్రం నిజం దేశంలో బయటపడుతున్న కుంభకోణాలు చూస్తుంటే, అది ఒక్క అధికారుల వల్లో, రాజకీయనాయకుల వల్లో జరిగేవి కావు. ఇద్దురు ఏకమై చేసిన అవినీతికి ప్రతిరూపాలే ఈ కుంభ కోణాలు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే, ప్రజలు తిరగబడే రోజులు రావడం ఖాయం.

సార్..రైతులకు రుణమాఫీ కోరడం ఫ్యాషన్ గా మారిందట. కామెంట్ ప్లీజ్!

అందులో నిజం లేదు. రైతుల ఓట్లకోసం రుణమాఫీ అంటూ హామీ ఇవ్వడం రాజకీయా పార్టీలకే ఫ్యాషన్‌గా మారిం ది. అయితే తాను అలా అనలేదని బీజేపీ నేత, కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు అనేసారు. పైగా తన మాట లను తప్పుగా అర్థం చేసుకున్నారని నింద మీడియాపై నెట్టేశారు కూడా. అసలు విషయానికి వస్తే.. రైతులు ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో తమ కోర్కెల సాధన కోసం ఎనాడూ గళం విప్పింది లేదు. కాక పోతే తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర మాత్రం ఎప్పటి నుంచో డిమాండ్ గా ఉంది. కాని అది నెరవేరడం లేదు. కేవలం రాజకీయ లబ్ధి కోసం పార్టీలు చేస్తున్న రుణమాఫీ వల్ల రైతులకు పెద్దగా ఒరిగింది లేదు. తాత్కాలిక ఉపశమనం తప్ప. అదే తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తే అన్నదాతలు ఏదీ కోరరు. దేశానికే బుక్కెడు బువ్వ పెడతారు. రుణమాఫీ అనేది రాజకీయ పార్టీలకు పులి స్వారిలా మారింది. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు అన్ని పార్టీలు రుణమాఫీ జపం చేశాయి. ప్రస్తుతం రుణామాఫీ తమ మెడకు చుట్టుకోవడంతో, నిందను రైతుల మీదికి నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

గాలికి వదిలేసిన బోరు బావులు పసిప్రాణాలు హరిస్తున్న పాపం ఎవరిదంటారు?

తిలాపాపం తలా పిడికెడు. పాపను నిర్లక్ష్యంగా వదిలేసిన తల్లిదండ్రులు.. సంబంధిత అధికారులు.. రోజుకో మూల ఇలాంటి ఘటనలు జరుగుతున్నా, కఠిన చర్యలు తీసుకోని పాలకులు.. బోరు పూడ్చని యజమానులు.. నిస్సంకోచం గా అందరూ బాధ్యులే!

నా పాలన నచ్చక పోతే ..నేను వేసిన రోడ్లపై నడవ వద్దంటున్న ఏపీ సీఎం చంద్రబాబు..కామెంట్ ప్లీజ్!

అలా అనడం సరైంది కాదు. దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకుడు. పరిపాలనా అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అలా ఎందుకు మాట్లాడారో అర్థం కావ డం లేదు. అయితే ఈ మాటలు ఏసందర్భంలో అన్నారనే అంశంపై దానిని విశ్లేషించుకోవాలి. మాటల అర్థాన్ని బట్టి కాదు. చంద్రబాబు ఎలా అన్నా....రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎవరు ఎంత అభివృద్ధి చేసినా, దాని కోసం వెచ్చించిన కోట్లాది రూపాయలు మాత్రం ప్రజల సొమ్మనే అంశం మర్చిపోరాదు. పాలకులు ప్రజా సేవకులే కదా!

సార్...టీచర్ల ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోద ముద్ర. కామెంట్ ప్లీజ్!

శుభం.. ఇది పంచాయతీ రాజ్, మండల పరిషత్, జిల్లా పరిషత్ టీచర్లకు శుభవార్త. ప్రభుత్వ టీచర్లకు బాధ కల్గించే వార్త. అయితే దాదాపు రెండు దశాబ్దాలకు పైగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించినట్లైంది. ఇక దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ వచ్చే సోమవా రం విడుదలయ్యే అవకాశం ఉంది. ఉపాధ్యాయుల ఏకీకృత దస్త్రానికి ఆమోదం తెలపడం ద్వారా ఇకపై ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉపా ధ్యాయులందరికీ ఒకే విధమైన సర్వీస్ రూల్స్ అమల్లోకి రానున్నాయి. ముందు ముందు ఎలాంటి సమస్యలుతలెత్తకుండా, ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో తలెత్తే అసంతృప్తిని తొలగించే విధంగా.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకోవాలి.అలాగే ఎంతో కాలంగా ఉద్యమించి, ఇటీవలే రిటైర్ అయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే మరీ మంచిది.

నేను రాజకీయాల్లోకి రానని చెప్పట్లేదంటున్నారు రజనీకాంత్. మీరేమంటారు?

వస్తానని కూడా చెప్పట్లేదుగా? ఎందుకీ దోబూచులాట. రావాలా వద్దా అనే ఊగిసలాటలో సూపర్ స్టార్ ఉన్నాడంటాను. అభిమానులతో సమావేశాలు, ఫోటోషెషన్స్ నిర్వహిస్తారు. అతని సోదరుడు పార్టీ పెడున్నాడంటారు. కాని రజనీ మాత్రం దేవుడు ఆదేశిస్తే వస్తానంటారు. ఇప్పుడేమే రానని చెప్పట్లేదంటారు. ఈ విషయంలో క్లారిటీ ఇవ్వాల్సింది రజనీ కాంత్. క్లారిటి కావాల్సింది రజనీ కాంత్ కే!


SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

మెయిల్ అడ్రస్

సెటైర్

ప్రజాస్వామ్యమా వర్ధిల్లు!

ఉదయాన్నే సోఫాలో కూర్చొని పేపర్ తిరగేస్తున్నా. ఇం తలో పనిమనిషి రాజయ్య వేడి వేడి కాఫీ కప్‌తో వచ్చాడు. కప్ అందుకుంటూ.. రాజయ్యా మీది ఏకులం అన్నా, అడిగితే ఏమనుకుంటాడో అన్న అనుమానంతోనే. నేను భారతీయున్ని సార్ అంటూ టక్ మని సమాధానం చెప్పాడు రాజయ్య. వినయంగా..! నాకు షాక్ తిన్నంత పనైంది. అదేంది ఎస్సీ ,ఎస్టీ, బీసీ ఇలా ఏదో ఒక సామాజిక వర్గానికి చెందుతావు కదా అన్నా. అంతే అతను నావైపు అదోలా చూసి, నేను ఏ కులమని పనిలో పెట్టుకున్నారు సారూ? అని ఎదురు ప్రశ్నించాడు. ఖంగు తినడం నా వంతైంది. పని వచ్చు కాబట్టి పనిలో పెట్టుకున్నారు, అంతే కదా బాబు అన్నాడు. పేపర్ వైపు తదేకంగా చూస్తూ. అతని కులం అడిగినందుకు నాకు నేనే సిగ్గు పడిపోయా. మాట మారుస్తూ రాజయ్యా నువ్వు చదువుకున్నావా? అని అడిగా. హా..ఏదో వానాకాలం ఎండాకాలం చదువులు బాబు ఏడో తరగతి వరకు చదివా అని చెప్పాడు. పేపర్ చదువుతావా ? అని అడిగా. మీరంతా ఆఫీసులకు వెళ్లాక కాలక్షేపానికి చదువుతా బాబు అంటూ నావైపు అదోలా చూస్తు వెళ్లి పోయాడు రాజయ్య. కాని నా చెవుల్లో భారతీయున్ని అన్న అతని మాటలే గింగిరాలు తిరుగుతున్నాయి. అంతేకాదు పనోడికి పనితనమే అర్హత కాని కులం కాదన్న విచక్షణతో ఏడు వరకు చదువుకున్న అతనూ మాట్లాడితే, మేథావులం అని చెప్పుకునే మన కెందుకు ఆ ఇంగితం ఉండడంలేదన్న ప్రశ్న నా బుర్రను తొలిచేస్తుంది. అంతే నా ఆలోచనలు రాష్ట్రపతి ఎన్నికల వైపు మళ్లాయి. ఏపేపర్లో చూసినా,ఏ టీవీ పెట్టినా.. రాష్ట్ర పతిఅభ్యర్థుల సామాజిక వర్గం గురించి చర్చ సాగుతోంది. త్వరలో జరగనున్న రాష్ట్రపతి ఎన్నికలో అధికార పక్షంమైన ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థి రామ్‌నాథ్ కోవింద్‌కు పోటీగా, ప్రతిపక్షాల అభ్యర్థిగా లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ బరిలో ఉన్నారు. రామ్‌నాథ్ కోవింద్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అదే సామాజిక వర్గానికి చెందిన మీరా కుమార్‌ను ప్రతిపక్షం బరిలోకి దింపింది అనడంలో సందేహం లేదు. రామ్‌నాథ్ కోవింద్ న్యాయ కోవిధుడు, పరిపాలనా దక్షుడు, సామాజిక సేవే పరమార్థంగా రాజకీయాల్లో ఉన్న మచ్చలేని నాయకుడు. అలాంటి వ్యక్తిని ఎంపిక చేయడం ముదావహం. ఇక ప్రతిపక్ష యూపీఏ అభ్యర్థి మీరా కుమార్ లోక్ సభ మాజీ స్పీకర్. బాబూ జగ్జీవన్‌రాము కుమార్తె. సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి. దేశానికి సుపరిచితురాలు. ఆమె అభ్యర్థిత్వం సంతోషదాయకమే..ఇక ఎవురు గెలుస్తారనేది తేటతెల్లమే. అలాంటప్పుడు దళిత సామాజిక వర్గం అనేది ఎందుకు తెరమీదికి వచ్చింది. కోవింద్ దళిత సామాజిక వర్గానికి చెందిన వాడు కాబట్టే ఎన్డీఏ అభ్యర్థిగా ప్రకటించారా? అతని మేథో సంపత్తి, సచ్ఛీలత అర్హతలు కావా? అనే ప్రశ్న తలెత్తోతోంది. ఇక రామ్ నాథ్ పేరును ప్రకటించిన తర్వాత ప్రతిపక్షాలు తమ ఉమ్మడి అభ్యర్థి ఎంపిక విషయంలో మల్లగుల్లాలు పడింది. అప్పుడు వినిపించిన పేర్లన్నీ దళిత సామాజిక వర్గాని చెందినవే. ఒక్క గాంధీ ముని మనవడు తప్ప.. అంటే వాళ్లు రాష్ట్రపతి అభ్యర్థి ఎంపకకు సామాజిక వర్గాన్నే ప్రాతిపదికగా పెట్టుకున్నారన్నది ఇక్కడ స్పష్టం. ఎన్డీఏ అంతే ఇటీవల ఢిల్లీ యూనివర్సిటీ, హైదరాబాద్ యూనివర్సిటీ ఘటనలు, బీఫ్ నిషేధం లాంటి వ్యవహారాల వల్ల దళిత సామాజిక వర్గంలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతున్న విషయం తెలిసిందే. అందుకే ఓ మేధావిని అభ్యర్థిగా ఎంపిక చేసిన బాజపా, అతని సామాజిక వర్గాన్ని తెర మీదికి తెచ్చింది. ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తే, వారు దళిత వ్యతిరేకులనే ముద్ర వేయవచ్చేనే ముందస్తు రాజకీయ ఎత్తుగడతో. అందుకే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించాయి. అదే సామాజికి వర్గానికి చెందిన మీరా కుమార్‌ను. ఆమె ఓటమి దాదాపు ఖరారే.అయిన ఎందుకు నిలిపినట్లు? రామ్‌నాధ్ కోవింధ్ కు ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉండడమే. అతన్ని సమర్థిస్తే, సంఘ్‌ను వ్యతిరేకించే, తమ సంప్రదాయ ఓటు బ్యాంక్ అయిన మైనారిటీల వ్యతిరేకత మూట కట్టుకోవాల్సి వస్తుందన్న భయం కాంగ్రెస్‌కు.



వామపక్షాల విషయం చెప్పాల్సిన పనిలేదు.ఆదినుంచి సంఘ్ వ్యతిరేకులే. సో..రాష్ట్రపతి అభ్యర్థికి సామాజిక వర్గం అర్హతగా మారిందన్నది చేదునిజం. కేవలం రాజకీయ కోణంలో అభ్యర్థి ఎంపిక జరిగిందన్న సంగతి ఇక్కడ తేటతెల్లం. రాజ్యాంగం పరంగా దేశంలో అత్యున్నతమైన పదవి, దేశంలో ప్రథమ పౌరుడు అయిన రాష్ట్రపతి విషయంలోనూ, స్వార్ధ ప్రయోజనాల కోసం కుల రాజకీయం చేయండం బాధాకరం. ఈ విషయం ఏడో తరగతి వరకే చదువుకున్న రాజయ్యకు ఎప్పుడో అర్థమైందన్న సంగతి నాకు అపుడు కాని బోధపడలేదు. ఇక ఇక్కడ పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులు ఆ పదవికి అర్హులే. కాని దాన్ని సైతం రాజకీయం చేశాయి పార్టీలు.మేమే దళిత పక్షపాతులం, బడుగు జన బాంధవులం అని చెప్పుకునేందుకు ఆరాట పడ్డాయి. అయినా ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో మేము ఫలానా సామాజిక వర్గానికి పెద్దపీట వేశాం అని చెప్పుకోవడం ఏంటి? అంటే దేశంలో అందరు సమానం కాదా? అలాంటప్పుడు బడుగులకు మేం పదవి కల్పించాం అని చెప్పుకోవడం పరోక్షంగా వారిని కొన్ని సామాజిక వర్గాలు గుప్పిట్లో ఉంచుకోవాలని వేసే ఎత్తుగడల్లో భాగం కాదా? ..ఇలా నా ఆలోచనలు పరిపరి విధాలుగా పోతున్నాయి. ఇంతలో రాజయ్య టేప్ రికార్డర్ ఆన్‌చేసి..

రెడ్డి ఉండె.. రాజు ఉండె...
కాపు ఉండె.. కమ్మ ఉండె..
వాంధు ఉండె... సిక్కు ఉండే..
ముస్లిముండె..బారతీయుడన్నవాడు కానరాడురా!

అనే పాట పెట్టాడు. అప్పుడు అర్థమైంది రాజయ్య తాను భారతీయున్ని అని ఎందుకు అన్నాడో. అంతేకాదు అతను ఆపాట పెట్టి నావైపు చూసిన చూపు, మానస్సును చివుక్కుమనిపించింది. పనివాడికి కులంతో పనేంటి అని అడగడంలో అతని ఆంతర్యం కూడా అర్థమైంది. మనది పేరుకు కులమాతాతీత లౌకిక రాజ్యం.. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం ఉన్న ప్రజాస్వామ్య దేశం. కాని ఇక్కడ కుల,మత ప్రస్తావన లేకుండా ఏదీ జరగడం లేదన్నది అక్షర సత్యం. అంతే కాదు రాజయ్యలాగా అందరు ఆలోచించినంత వరకు రాష్ట్రపతి పదవికి కూడా సామాజిక వర్గమే అర్హతగా మిగులు తుంది. పజాస్వామ్యమా వర్ధిల్లు!

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

మోహనరాగం

ఒక బలీయమైన కోర్కె మొల
కెత్తి
వెంటాడి వేధించి నీతో
స్నేహానికి ఊపిరులూదింది
స్నేహ పరిమళ ప్రవాహంలో
ఒక సుందరస్వప్నం..

చిటికెన వేలు పట్టుకోని
నీకంటే ఒక అడుగు వెనకవేస్తూ
ఎప్పుడూ అబద్ధాలాడని నేను
మొదటిదీ చివరిదీ అబద్ధమాడి
నిన్ను విడిచి వెళ్ళలేక
తడబడుతూ వెళ్ళిన బాధాతప్త



క్షణం ఇప్పటికీ వేదనాభరితమే!

వెన్నెల పూలారబోసి
ఒక సంచలిత మోహన రాగాన్నై
నా సౌందర్యరూపాన్ని ప్రేమగా
మనసారా నీకు అర్పించుకోని
ఎన్నేళ్ళయిందోగాని
తవ్వినకోద్ది విచ్చుకుంటూ
ఉబికివచ్చే సంతోష ఆనవా
ళ్ళింకా

ఇంకిపోనే లేదు...

నా ప్రియసఖుడా!
రెప్పలు మూతపడుట లేదు
మంచినీళ్ళు గుటక పడుటలేదు
నువ్వెక్కడున్నావో జాడతెలియక
మనసు మనసులో లేక
కాలానికి కళ్ళతికించి
నీకోసం ఎదురుచూస్తున్నా
ఊరుతల్లిలా...


రారా!
నా అమాయక చక్రవర్తి!!
నీ కళ్ళలో నా ప్రతిబింబాన్ని
చూసుకోని మృదువుగా
స్పర్శించి
చిర్నవుల్ని కొప్పులో

తురుముకోవాలని ఉంది..

మూడుపొద్దులా
మొగలిపూల వాసనల్లో బంధీ
లమై
అమావాస్య చీకటి నుండి
సంకల్ప బలంతో
బయట పడాలనుంది..!?

– కె.విల్సన్‌రావు

రన్నింగ్ వాయిస్



నిజంగా నాన్న మనసు వెన్నే..!

సండే స్పెషల్ కవర్ స్టోరీలు చాలా బాగుంటున్నాయి. నాన్న మనస్సును, గొప్పతనాన్ని చాలా చక్కగా వివరించారు. నిజంగా సమాజంలో తండ్రికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదనే చెప్పాలి. మన బతుకులకు పునాధులు వేసిన తండ్రిని గౌరవించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమే. అనే విషయాన్ని చక్కగా వివరించడం సంతోష దాయకం.

.. అలివేలు, సిద్దిపేట.

బుడత బాగున్నాడు

సార్..సూర్య సండే స్పెషల్ బుక్‌లో వస్తున్న బుడత.. పిల్లలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంది. మీ బుడుగులో పిల్లల కోసం నీతి పద్యాలు అందిస్తున్నందుకు దన్యవాదాలు,. ఇదే ఒరవడని కొనసాగించ మనవి.

..శ్రీకాంత్, కర్నూలు.

అలానాటి తారలు

సూర్య, సండే స్పెషల్‌లో అలనాటి తారల శీర్షిక చాలా బాగుంది. ఈ వారం హీరోయిన్లు సుహాసిని, రాధికల గురించి చక్కగా వివరించారు. వారి గురించి మరింత సమాచారం ఇస్తే ఇంకా బాగుండేది.

..కౌశిక్, లింగంపల్లి,హైదరాబాద్.

నిజమే ఓల్డ్ ఈజ్ గోల్డ్

సూర్య సండేలో ప్రచురిస్తున్న ఓల్డ్ ఈజ్ గోల్డ్ శీర్షిక చాలా బాగుంటుంది. ముఖ్యంగా ఈ వారం ఇచ్చిన జంద్యాల గారి మల్లె పందిరి గురించి చాలా చక్కగా వివరించారు. అలాంటి ఆణిముత్యాలు ఇంకా ఉన్నాయి. వాటిగురించి కూడా అందించ మనవి.

...రామారావు, రాజమండ్రి..

ఆద్యాత్మిక భారతం భేష్

సూర్య ఆదివారం అనుబంధంలో ఆధ్యాత్మిక భారతం శీర్షికతో ప్రచురిస్తున్న అంశాలా చాలా బాగుంటున్నాయి. మన సంస్కృతి సంప్రదాయాలు మరిచిపోతున్న వారికి కనువిప్పు కలిగించేలా దీనిని కొనసాగించాలని మనవి.

...అరుంధతి, మలక్‌పేట, హైదరాబాద్.

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది.

'కూని'రాగాలు

కాలంతో కాంక్షలు పరుగుపెట్టకూడదు..!
వయసులో కోరికలు హద్దులు దాటకూడదు..!!

అమాయకత్వాన్ని ఆసరాకు వాడుకోవద్దు..!
ధీరత్వాన్ని అన్నివేళలా ప్రదర్శించవద్దు..!!

శిక్షించడానికి కారణం చెప్పితీరాలి..!
రక్షించడానికి వివరణ అవసరంలేదు...!!

స్వభావాలను బేరీజు వేయడం రావాలి..!
అంతరాలను అంచనా వేయడం తెలియాలి..!!


మనసుకు చాంచల్యం నేర్పకూడదు..!
సొగసుకు ఆడంబరం అద్దకూడదు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫన్ చ్

నారు










దీ లాస్ట్ సమురాయ్ అనేది 2003లోని అమెరికన్ మహాకావ్య నాటక చిత్రం, ఎడ్వర్డ్ జ్విక్ దీనికి దర్శకుడిగా మరియు సహ-నిర్మాతగా ఉన్నారు, మరియు జాన్ లోగాన్ వ్రాసిన కథ ఆధారంగా ఉన్న స్క్రీన్‌ప్లేకు సహ-రచయితగా ఉన్నారు. రచయిత మరియు దర్శకుడు అయిన విన్సెంట్ వార్డ్ అభివృద్ధి చేసిన ప్రణాళిక ఈ చిత్రానికి స్ఫూర్తిని ఇచ్చింది. వార్డ్ ఈ చిత్రానికి అధికారిక నిర్మాతగా దాదాపు నాలుగు సంవత్సరాలు ఈ చిత్ర అభివృద్ధికి శ్రమించారు మరియు అనేకమంది దర్శకులను కలిసిన తరువాత అతను ఎడ్వర్డ్ జ్విక్‌ను ఎంచుకున్నారు. ఈ చిత్రాన్ని జ్విక్‌తో కలసి ఆరంభించారు మరియు దీని చిత్రీకరణను వార్డ్ స్వస్థలమైన న్యూజిలాండ్‌లో చేశారు.



ది లాస్ట్ సమురాయ్

ఈ చిత్రంలో టామ్ క్రూస్ (ఇతను సహ-నిర్మాతగా కూడా) అమెరికన్ సైనికుడు నాథన్ ఆల్‌గ్రెన్ పాత్రలో నటించారు, ఇతని వ్యక్తిగత మరియు భావోద్వేగ విభేదాలు అతనిని 1876 మరియు 1877లలో జపాన్ సామ్రాజ్యంలో మీజీ పునఃసంస్థాపన యొక్క ఆరంభంలో సమురాయ్ యుద్ధవీరులతో సంబంధం పెట్టుకునేటట్టు చేస్తాయి. ఇతర నటవర్గంలో కెన్ వటనాబే, టోనీ గోల్డ్‌విన్, హిరోయుకి సనద, తిమోతి స్పాల్, షిన్ కోయమద, మరియు బిల్లీ కొన్నోలీ ఉన్నారు.

చిత్రం కథా సంవిధానం 1876లో సైగో తకమోరి నాయకత్వం వహించిన సత్సుమ విప్లవం నుండి మరియు జులెస్ బ్రునెట్ యొక్క కథ నుండి స్ఫూర్తిని పొందింది, ఇతను ఒక ఫ్రెంచి సైనిక దళం కాప్టెన్, ఇతను గతంలో జరిగిన బోషిన్ యుద్ధంలో ఎనోమోటో టకవికి పక్షాన పోరాడారు. బ్రిటీష్ సామ్రాజ్యం,



Movie : The Last Samurai
Directed by : Edward Zwick
Produced by : Marshall Herskovitz
Edward Zwick
Tom Cruise
Paula Wagner
Scott Kroopf
Tom Engelman

Screenplay by : John Logan
Edward Zwick
Marshall Herskovitz
Story by : John Logan
Starring : Tom Cruise
Timothy Spall
Ken Watanabe
Billy Connolly

Music by : Hans Zimmer
Cinematography : John Toll
Edited by : Steven Rosenblum
Victor Dubois
Running time : 54 minutes
Country : United States
Language : English
Japanese
Budget $140 million[1]
Box office $456.8 million[1]

నెదర్లాండ్స్ మరియు ఫ్రాన్సు యొక్క చారిత్రాత్మక పాత్రలు జపనీయుల పాశ్చాత్యీకరణలో సంయుక్త రాష్ట్రాలను ఈ చిత్రంలో అధికంగా సూచించారు. చిత్రంలోని ఈ సమాచారం మరియు పాత్రలు, వాస్తవ మైన కథ మరియు కథా సంవిధానం కొరకు సులభతరం చేయ బడినాయి; ఈ చిత్రం చరిత్ర నకలును తీయాలని అనుకోలేదు. విడుదలయిన తరువాత ది లాస్ట్ సమురా యేను ప్రేక్షకులు బాగా ఆదరించారు, ప్రపంచవ్యాప్తంగా బాక్స్ ఆఫీసు వద్ద 456 మిలియన్లను సేకరించింది. దానికితోడూ ఇది అనేక పురస్కారాల కొరకు ప్రతిపాదించ బడింది, ఇందులో అకాడమి పురస్కారాలు, గోల్డెన్ గ్లోబ్స్ మరియు నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ ఉన్నాయి.

ది లాస్ట్ సమురాయ్ అనేది 2003లోని అమెరికన్ మహాకావ్య నాటక చిత్రం, ఎడ్వర్డ్ జ్విక్ దీనికి దర్శకుడిగా మరియు సహ-నిర్మాతగా ఉన్నారు, మరియు జాన్ లోగాన్ వ్రాసిన కథ ఆధారంగా ఉన్న స్క్రీన్‌ప్లేకు సహ-రచయితగా ఉన్నారు.

రచయిత మరియు దర్శకుడు అయిన విన్సెంట్ వార్డ్ అభివృద్ధి చేసిన ప్రణాళిక ఈ చిత్రానికి స్ఫూర్తిని ఇచ్చింది. వార్డ్ ఈ చిత్రానికి అధికారిక నిర్మాతగా దాదాపు నాలుగు సంవత్సరాలు ఈ చిత్ర అభివృద్ధికి శ్రమించారు మరియు అనేకమంది దర్శకులను కలిసిన తరువాత అతను ఎడ్వర్డ్ జ్విక్‌ను ఎంచుకున్నారు. ఈ చిత్రాన్ని జ్విక్‌తో కలసి ఆరంభించారు మరియు దీని చిత్రీకరణను వార్డ్ స్వస్థలమైన న్యూజిలాండ్‌లో చేశారు.

ఈ చిత్రంలో టామ్ క్రూస్ (ఇతను సహ-నిర్మాతగా కూడా) అమెరికన్ సైనికుడు నాథన్ ఆల్‌గ్రెన్ పాత్రలో నటించారు, ఇతని వ్యక్తిగత మరియు భావోద్వేగ విభేదాలు అతనిని 1876 మరియు 1877లలో జపాన్ సామ్రాజ్యంలో మీజీ పునఃసంస్థాపన యొక్క ఆరంభంలో సమురాయ్ యుద్ధవీరులతో సంబంధం పెట్టుకునేటట్టు చేస్తాయి. ఇతర నటవర్గంలో కెన్ వటనాబే, టోనీ గోల్డ్‌విన్, హిరోయుకి సనద, తిమోతి స్పాల్, షిన్ కోయమద, మరియు బిల్లీ కొన్నోలీ ఉన్నారు.


చిత్రం కథా సంవిధానం :1876లో సైగో తకమోరి నాయకత్వం వహించిన సత్సుమ విప్లవం నుండి మరియు జులెస్ బ్రూనెట్ యొక్క కథ నుండి స్ఫూర్తిని పొందింది, ఇతను ఒక ఫ్రెంచి సైనికదళం కాప్టెన్, ఇతను గతంలో జరిగిన బోషిన్ యుద్ధంలో ఎనోమోటో టకవికి పక్షాన పోరాడారు. బ్రిటీష్ సామ్రాజ్యం, నెదర్లాండ్స్ మరియు ఫ్రాన్సు యొక్క చారిత్రాత్మక పాత్రలు జపనీయుల పాశ్చాత్యీకరణలో సంయుక్త రాష్ట్రాను ఈ చిత్రంలో అధికంగా సూచించారు. చిత్రంలోని ఈ సమాచారం మరియు పాత్రలు, వాస్తవమైన కథ మరియు కథా సంవిధానం కొరకు సులభతరం చేయబడినాయి; ఈ చిత్రం చరిత్ర నకలును తీయాలని అనుకోలేదు.

ఈ చిత్రం నాలుగు అకాడెమి పురస్కారాలకు ప్రతిపాదించబడింది, ఇందులో ఉత్తమ సహాయనటుడుగా కెన్ వటనాబే కొరకు, మరియు మూడు గోల్డెన్ గ్లోబ్స్, ఉత్తమ సహాయనటుడుగా వటనాబేకు, ఉత్తమ నాటకీయ-నటుడిగా టామ్ క్రూస్‌కు మరియు ఉత్తమ సంగీతానికి హన్స్ జిమ్మెర్‌కు లభించాయి. ఈ చిత్రం గెలుచుకున్న పురస్కారాలలో నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ చేత ఉత్తమ దర్శకుడి పురస్కారం, విజువల్ ఎఫెక్ట్స్ సొసైటీ అవార్డ్స్ వారిచే అసాధారణమైన సహాయక విజువల్ ఎఫెక్ట్స్ పురస్కారం, జపాన్ అకాడెమి ప్రైజ్ చేత అసాధారణమైన విదేశీ భాషా చిత్రం పురస్కారం, నాలుగు గోల్డెన్ సాటిలైట్ పురస్కారాలు, మరియు ఉత్తమ ఫైర్ స్టంట్‌గా టారస్ వరల్డ్ స్టంట్ అవార్డ్స్ చేత పొందబడింది.

విడుదలయిన తరువాత ది లాస్ట్ సమురాయ్‌ను ప్రేక్షకులు బాగా స్వీకరించారు, ప్రపంచవ్యాప్తంగా బాక్స్ ఆఫీసు వద్ద 456 మిలియన్లను సేకరించింది. దానికితోడూ ఇది అనేక పురస్కారాల కొరకు ప్రతిపాదించబడింది, ఇందులో అకాడమి పురస్కారాలు, గోల్డెన్ గ్లోబ్స్ మరియు నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ ఉన్నాయి.

ఈ చిత్రం కన్నా జపాన్ బాక్స్ ఆఫీసు వద్ద అధిక వసూళ్ళను చేసింది. జపాన్‌లోని విమర్శకులు దీనిని సానుకూలంగానే స్వాగతించారు. ది ఫైనిచి షింబున్ యొక్క తొమోమి కట్సుట ఉద్దేశ్య ప్రకారం ఈ చిత్రం జపాన్‌ను వర్ణించటంలో గతంలో అమెరికా చేసిన ప్రయత్నాల కన్నా విస్తారమైన అభివృద్ధిని కనపరిచింది అని తెలిపారు, దర్శకుడు జ్విక్ జపాన్ చరిత్రను క్షుణ్ణంగా పరిశోధించారు, నటీవర్గం అంతా పేరున్న జపాన్ నటీవర్గం మరియు జపాన్ ఉచ్చరణలో సాధారణంగా మాట్లాడే మరియు అధికారిక భాషా ఉచ్చరణకు మధ్య తికమక పడరాదని డైలాగుల శిక్షకులతో నిర్దిష్టత కొరకు చర్చించారు అని సూచించారు. అయినప్పటికీ, కట్సుట ఈ చిత్రంకు సిద్ధాంతపరమైన ఆధారంగా ఉన్న కథాపుస్తకంలోని సమురాయ్ వర్ణనతో సరిగా పోలి ఉండలేదని, మా ఉద్దేశ్యంలో సమురాయ్‌లు ఇంకా ఎక్కువ అవినీతిని కలిగి ఉంటారు అని పేర్కొన్నారు. అందుచే అతను తెలుపుతూ, గొప్ప సమురాయ్ నాయకుడు కట్సుమోటో ఉద్దేశ్యాలను (అతని) ఉద్దేశ్యాలను బిగించి పట్టుకొని ఉంటాడు. జపనీయుల ఆరంభ ప్రదర్శనను టోక్యోలోని రొప్పొంగి హిల్స్ బహుళ అంతస్థుల భవనంలో నవంబర్ 1, 2003న ప్రదర్శించారు. మొత్తం నటీవర్గం అంతా దీనికి హాజరైనారు. వారు అభిమానులకు తమ సంతకాలను ఇచ్చారు, ముఖాముఖిలను అందించారు మరియు అభిమానులతో మాట్లాడటానికి వేదిక మీదకు వచ్చారు. సమురాయ్ యొక్క ముఖ్యమైన విలువలను లేర్చుకొని గౌరవించాలని మరియు జపనీయుల సంస్కృతి మరియు సంప్రదాయం యొక్క గొప్ప గుణవిచారణ కలిగి ఉండాలని అనేకమంది నటులు అభిమానులను కోరారు.

అమెరికాలో అనేక ప్రతికూల తులనాలను కెవిన్ కాస్ట్‌నెర్ యొక్క చిత్రం డాన్సు విత్ వోల్వ్స్‌తో చేశారు.



మేధస్సును గురించి గొప్పగా చెబుతుంటారు అందరూ. కాని మానవ జీవితాన్ని నడిపించేది అదృష్టమే కాని మేధస్సు కానేకాదు. -సి.సి.రో



బాపు దర్శకత్వం వహించిన వంశవృక్షం చిత్రంతో ఆయన ఎడిటర్‌గా చలన చిత్రసీమకు సుపరిచితులయ్యారు...నాటి నుంచి దర్శకుడు బాపు ప్రతి చిత్రంలోనూ ఎడిటర్ – అనిల్ మల్నాడ్ పేరు తప్పనిసరైంది... వంశీ తీసిన సితార చిత్రానికి 1985లో ఉత్తమ ఎడిటర్ జాతీయ పురస్కారం అందుకున్నారు. పలు భాషా చిత్రాలకు ఎడిటర్‌గా నేటికీ చురుగ్గా పనిచేస్తున్నారు... మీడియాకు, పబ్లిసిటీకి దూరంగా ఎంతో సింపుల్‌గా ఉండే ఎడిటర్ అనిల్ మల్నాడ్ గురించి తెలుసుకుందాం...





బాపు పెంచిన వృక్షం

ఎడిటర్ అనిల్ మల్నాడ్





అసలు పేరు జి.ఆర్. దత్తాత్రేయ. తమిళులు దత్తాత్రేయ పదం పలకలేకపోయారు. అందువల్ల సులువుగా ఉండేలా అనిల్ దత్ అని పిలిచేవారు. అనిల్ పుట్టిన ప్రాంతం పేరు మల్నాడు. ఆ ప్రాంతం పేరును కలుపుకుని అనిల్ మల్నాడ్‌గా స్థిరపడ్డారు. తన సొంత కృషిని నమ్ముకుని ఇండస్ట్రీలో ఎటువంటి గాడ్ ఫాదర్ లేకుండా ఎదిగారు అనిల్ మల్నాడ్.

సంపూర్ణ రామాయణం: అనిల్ తన 17వ ఏట 1970లో క్రియేటివ్ దర్శకుడు బాపు దగ్గర శోభన్‌బాబు, చంద్రకళ నటించిన సంపూర్ణరామాయణం చిత్రానికి అసిస్టెంట్ దర్శకుడిగా చేరారు. అసలు ఆయన లక్ష్యం సినిమాలకు కెమెరామెన్ అవుదామనే. అందుకని చెన్నై వచ్చేశాడు. అయితే కెమెరామెన్‌గా అనుకుంటే ఆఖరుకు ఎడిటింగ్ విభాగంలో సెట్ అయ్యాడు. ఎడిటింగ్‌లో అవకాశం వచ్చింది కదా అని ఏ మాత్రం ఆలోచించకుండా అసిస్టెంట్‌గా చేరిపోయాడు అనిల్.

అగ్రదర్శకులతో: ఎందరో అగ్రదర్శకుల వద్ద ఎటువంటి అరమరికలు లేకుండా తన కెరీర్ సాగించాడు అనిల్ మల్నాడ్. బాపు, వంశీ, గీతాకృష్ణ, రాఘవేంద్రరావు వంటి చాలామంది దర్శకులతో పనిచేశారు. అలాగే తమిళంలో ఆర్వీ. ఉదయ్‌కుమార్, ఆర్.కె.సెల్వమణి... వీరిద్దరి వద్దా ఎక్కువగా ఎడిటింగ్ విభాగంలో చేశారు. వీళ్లే గాక ఇంకా మణివణ్నన్, మనోబాల... వంటి కోలీవుడ్ మేటి దర్శకులు అనిల్ వర్క్‌ని బాగా ఇష్టపడేవారు.

చదువుకునే రోజుల్లోనే కన్నడ, తుళు, కొంకిణి, తమిళం, తెలుగు, హిందీ భాషలు నేర్చుకున్నారు అనిల్. నేర్చుకున్న విద్య ఏదీ వృథా పోదు అని పెద్దలు చెప్పినట్లుగా, ఆనాడు అనిల్ నేర్చుకున్న భాషలు వివిధ భాషల్లో ఎడిటింగ్‌కు ఎంతగానో తోడ్పడ్డాయి అనిల్‌కి. పని చేయాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమంటారు అనిల్. వృత్తిని దైవంగా భావించి అంకితభావంతో పనిచేయడం అనిల్ నైజం. సినిమారంగంలో ఆ క్రమశిక్షణ, సిన్సియారిటీల వల్లే ఇన్ని సంవత్సరాలుగా ఈ రంగంలో ఉండగలిగారు.

అక్కినేని సంజీవ్ (ఎల్.వి.ప్రసాద్ తమ్ముడు), మందపాటి రామచంద్రయ్యలు ఎడిటింగ్‌లో అనిల్‌కు గురువర్యులని చాలా సందర్భాలలో చెప్పారు. సినిమాలో మొత్తం 24 ఫ్రేమ్స్ ఉంటాయి. అందులో ఎడిటింగ్ కూడా ఒకటి. ఎడిటింగ్ చేయడంలో తేడా వస్తే మాత్రం కథను అర్థం చేసుకోవడం కష్టం. సాధారణంగా ఎడిటింగ్ చేసేటప్పుడు మాతో పాటు డైరెక్టర్, కో డైరెక్టర్ ఉంటారు. వాళ్లు దగ్గర ఉంటేనే పని సులువవుతుందంటారు అనిల్. తెర వెనుక పని చేసేవాళ్లు ఎలా ఉంటారో సామాన్య ప్రజలకు తెలియదు. కానీ నటీనటులను వెండి తెర మీద చూస్తారు కనుక వారిని వెంటనే గుర్తించగలుగుతారు. వాళ్లకు వచ్చే ప్రశంసలన్నీ మాకు వచ్చినట్లే కదా అంటారు అనిల్.

సమయపాలన: బాపుగారి పది సినిమాలకు పని చేసిన తర్వాత, వంశీ, ఏడిద నాగేశ్వరరావుగారి ద్వారా అనిల్‌ని పిలిపించారట. ఆ తరవాత గీతాకృష్ణ కూడా అనిల్‌తో చేయించుకున్నారు. సీనియర్ దర్శకుడు బాపు వద్ద షూటింగ్ సమయంలో ఎప్పుడూ సమయపాలన పాటించేవారు అనిల్. అందుకే ఆ కాంబినేషన్ అలా వర్కవుట్ అయింది. అంతేకాదు అనిల్‌మల్నాడ్ ప్రయాణం తెలుగు సినిమాలతో మొదలైంది, తెలుగు సినిమా తనకు తల్లి లాంటిదంటారు. అనిల్‌కు అవార్డులు తెచ్చిందీ తెలుగు సినిమానే. బాపుగారికి అనిల్ పెద్ద కొడుకుతో సమానం అంటారెప్పుడూ... బాపుతో మొత్తం 22 సినిమాలకు పని చేశారు అనిల్. ఇండస్ట్రీలో ఇంత ఎదగడానికి కారణం బాపురమణలే. తనకు వాళ్లు సినిమా మనుషుల్లాగ అనిపించరంటారు. అంత సింపుల్‌గా ఉంటారు వాళ్లు. మొదటినుంచి అనిల్ బయట పబ్లిసిటీకి రాకపోవడానికి కారణం కూడా అదే అయివుండవచ్చు. వారి నుంచే ఆ లక్షణం అనిల్‌కు వచ్చిందని ఇండస్ట్రీ గుసగుసలాడుతుంటారు.



జాతీయ స్థాయి అవార్డు: బాపుగారి దగ్గర అనిల్ అసిస్టెంట్‌గా మొదలుపెట్టిన నాటి నుంచి ఆయన తనను దగ్గరగా చూశారు. పని పట్ల అనిల్‌కున్న నిబద్ధతను గమనించిన ఆయన, వంశవృక్షం చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టమని స్వయంగా ఆదేశించారట. ఆయన మాట కాదనలేక అంగీకరించారు అనిల్. అనిల్ మల్నాడ్‌తో ఎడిటింగ్ అంటే 10 నిమిషాలుముందే ఉండాలి అని స్వయంగా ఆయనతోనే అనిపించుకున్నారు. ఆయన నుంచి నేర్చుకున్న క్రమశిక్షణ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానంటారు అనిల్.

బ్లాక్ అండ్ వైట్‌కి, రంగుల సినిమాకి ఎడిటింగ్‌లో ఏమైనా తేడా ఉంటుందా? అని అనిల్‌ని అడిగితే...ప్రస్తుతం కంప్యూటర్ విధానం రావడం వల్ల పని తేలికైపోయింది. ఆరుగురు చేసే పనిని ఒక్కరు చేసేస్తున్నాం. ఎడిటింగ్ విషయంలో రంగులు, నలుపు తెలుపు తేడా లేదంటారు. మొట్టమొదటి జాతీయ అవార్డు వంశీ తీసిన సితార చిత్రానికి 1984లో నాటి రాష్ట్రపతి జైల్‌సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు. అప్పుడు అనిల్ వయసు 25 సంవత్సరాలు. అసలు అవార్డు గురించి తెలుసుకునేంత జ్ఞానం కూడా అప్పుడు తనకు లేదంటారు. దక్షిణాది వారికి జాతీయ అవార్డు రావడం చాలా విశేషం.







వాస్తు

ఈశాన్యంలో వాటర్ ట్యాంక్ ఉంటే మంచిదా?



దక్షిణం కంటే తూర్పులో, పశ్చిమం కంటే.. ఉత్తరాన అధిక ఖాళీ చోటును వదిలి ఇంటిని నిర్మించడం ద్వారా అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. వ్యాపారంలో రాణిస్తారు. సంతానం ద్వారా కీర్తి గడిస్తారు. అలాగే డాబాపై ఉత్తర, తూర్పు, ఈశాన్య దిశల్లో వాటర్ ట్యాంక్‌ను ఏర్పరచడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారు. తూర్పు, ఉత్తరాన గల భూములను కొనుగోలు చేయవచ్చునని వాస్తు నిపుణులు అంటున్నారు.

దక్షిణం, పడమర దిశల్లో ఇంటి స్థలాలను కొనడం కూడదు. ప్రధాన ద్వారానికి నేరుగు టాయిలెట్లు, బాత్రూమ్‌లు ఉండకుండా చూసుకోవాలి. ఎలాంటి ఇళ్లైనా నడిచే ప్రాంతంలో టాయిలెట్స్ ఉండకూడదు. కిచెన్‌కు ముందు ఉత్తరం లేదా తూర్పు దిశల్లో బాత్రూమ్‌లు నిర్మించడం కూడదు.

ఇలా వుంటే ఆ ఇంట్లోని మహిళలకు అనారోగ్య సమస్యలు తప్పవని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీధి కంటే దిగువన ఇంటి నిర్మాణం ఉంటే.. ఆశించిన స్థాయిలో ఆదాయం ఉందని వారు సూచిస్తున్నారు.

ఇంటికి వాస్తు దోషం వున్నదని కనుక్కోవడం ఎలా అనే సందేహం వస్తుంటుంది. ఐతే వాస్తు దోషాలనేవి ఈ క్రింది విధంగా ఉంటాయి. అప్పులు చేయడం, చేసిన అప్పులు తీర్చ లేకపోవ డం, క్రుంగిపోవడాలు, ఆత్మహత్యలు, ఆత్మహత్యా ప్రయత్నాలు, మాన సిక క్షోభ, కుటుంబంలో కలహాలు, పిల్లలు

దొంగతనాలు, అగ్నిప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మవ్యాధులు, ఉద్యోగం లభించక పోవడం మొదలగునవి. అదేవిధంగా ఆడపిల్లల విషయంలో ఇతరులను ప్రేమించడం, పుట్టింటికి చేరుకోవడం, మెట్టినింట కష్టాలు, భర్త బలవంతంచే పుట్టినింటి వారిని పీడించడం మొదలగునవి అన్నీ వాస్తు దోషాలలోకి వస్తాయని వాస్తు శాస్త్రవేత్తలు అంటున్నారు. అందువలన ఇంటి నిర్మాణము వాస్తురీత్యా నిర్మించుకొని అందరూ ఆనందంగా ఉండాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

వుట్టకపోవడం, అనేకమైన వ్యాధుల బారిన పడటం, అవమానాలు, ఇతర స్త్రీలపై విపరీతమైన కామ ప్రకోపాలు ఇతర్రతా సంఘటనలు ఇంట్లో జరిగితే అటువంటి వారికి వాస్తుదోషం ఉందని చెప్పవచ్చు.

దొంగతనాలు, అగ్నిప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మవ్యాధులు, ఉద్యోగం లభించక పోవడం మొదలగునవి. అదేవిధంగా ఆడపిల్లల విషయంలో ఇతరులను ప్రేమించడం, వుట్టింటికి చేరుకోవడం, మెట్టినింట కష్టాలు, భర్త బలవంతంచే వుట్టినింటి వారిని పీడించడం మొదలగునవి అన్నీ వాస్తు దోషాలలోకి వస్తాయని వాస్తు శాస్త్రవేత్తలు అంటున్నారు. అందువలన ఇంటి నిర్మాణము వాస్తురీత్యా నిర్మించుకొని అందరూ ఆనందంగా ఉండాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

క్రైం స్టోరీ

కసాయి తండ్రి నిర్వాకం

ఓ వ్యక్తి తన మూడేళ్ల కూతురి చెవులుకోసేశాడు. గొంతు నరకబోయాడు. పోలీసులు వచ్చారు కాబట్టి సరిపోయింది. లేకపోతే అన్నంత పనీ చేసేవాడు. ఇంతాచేసి దెయ్యమే తనని ఇలా చేయమందని పోలీసులకు చెప్పాడు. దాంతో పోలీసులు నిర్ఘాంతపోయారు.

వివరాల్లోకెళితే.. ఢిల్లీకి చెందిన బహదూర్ అనే వ్యక్తి క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఆరుగురు సంతానం. కొద్దినెలల కిత్రం ఇతని మొదటి కుమార్తె చనిపోవడంతో బహదూర్ బాగా కుంగిపోయాడు. అతని కూతురు చనిపోయినప్పటి నుంచి ఓ దెయ్యం కనిపించి రెండో కూతుర్ని కూడా ఎత్తుకుపోతానని బెదిరిస్తోందట. దాంతో గురువారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో తాగి ఇంటికి వచ్చిన బహదూర్ నిద్రిస్తున్న తన చిన్న కుమార్తె చెవి కోసేశాడు. ఏడుపు



తాను చేసిన పనికి దెయ్యం సంతఎప్తి చెందలేదంటూ కూతు రి గొంతు కోయబో యాడు. ఇంతలో పోలీసులు రావడంతో పాప ప్రాణాలు దక్కా యి. వెంటనే పోలీ సులు అతన్ని అదు వులోకి తీసుకున్నారు. విచారణలో బహదూర్ చెప్పిన సమాధా నాలతో పోలీసుల దిమ్మతిరిగింది. ప్రస్తు తం చిన్నారిని ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. పోలీసులు బహదూర్‌కి వెద్య పరీక్షలు చేయించి అరెస్ట్ చేశారు.

విని అతని భార్య లేచి చూసేసరికి చిన్నారి రక్తపుమడుగుల్లో ఉంది. పాపని ఆస్పత్రికి తీసుకెళుతుండగా బహదూర్ భార్యని వెళ్లనివ్వకుండా చితకబాదాడు. భార్యని, మిగతా పిల్లల్ని గదిలో పెట్టి తాళం వేశాడు. ఇప్పటిదాకా చేసింది చాలదన్నట్లు కుమార్తె రెండో చెవి కూడా కోసేశాడు.

తాను చేసిన పనికి దెయ్యం సంతఎప్తి చెందలేదంటూ కూతు రి గొంతు కోయబో యాడు. ఇంతలో పోలీసులు రావడంతో పాప ప్రాణాలు దక్కా యి. వెంటనే పోలీ సులు అతన్ని అదు వులోకి తీసుకున్నారు. విచారణలో బహదూర్ చెప్పిన సమాధా నాలతో పోలీసుల దిమ్మతిరిగింది. ప్రస్తు తం చిన్నారిని ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. పోలీసులు బహదూర్‌కి వెద్య పరీక్షలు చేయించి అరెస్ట్ చేశారు.

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

లెజెండ్ భామ పెళ్లి



లెజెండ్ భామ సోనాల్ చౌహాన్ పెళ్లిపీటలెక్కనుందా? అవుననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. సోనాల్.. అలనాటి బాలీవుడ్ నటి భాగ్యశ్రీ కుమారుడు అభిమన్యు దస్సానీ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నట్లు సమాచారం. 2016లో అభిమన్యు, సోనాల్ కలుసుకున్నారని అప్పటినుంచి ఎక్కడికి వెళ్లినా ఇద్దరూ కలిసే వెళుతున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ కలిసి దిగిన ఫొటో కూడా సోషల్‌మీడియాలో చక్కర్లుకొడుతోంది.

ఫిబ్రవరిలో అభిమన్యు పుట్టినరోజు వేడుకలకు సోనాల్ హాజరైందట. ఇటీవల ముంబయిలో జరిగిన పాప్ గాయకుడు జస్టిన్ బీబర్ కచేరీ కార్యక్రమానికి కూడా ఇద్దరూ కలిసే వెళ్లారట. త్వరలో ఇరు వెపుల పెద్దల్ని ఒప్పించి పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు బాలీవుడ్ టాక్. అయితే ఈ విషయమై ఇద్దరి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.



మరోసారి బాలయ్యతో నయన్

ఇదివరకు సింహా, శ్రీరామరాజ్యం చిత్రాల్లో జోడీ కట్టిన నందమూరి బాలకృష్ణ, నయనతార ముచ్చటగా మూడోసారి జంటగా ప్రేక్షకులకు కనువిందు చేయనున్నారు. ఈ సారి కె.ఎస్. రవికుమార్ దర్శకత్వం వహించే సినిమాలో కలిసి నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని ఆ చిత్ర నిర్మాత సి. కల్యాణ్ ధ్రువీకరించారు.

బాలకృష్ణ సరసన ఇద్దరు నాయికలుంటారు. ఒక నాయికగా నయనతారను ఎంపిక చేశాం. కథ వినగానే నాయికగా నటించేందుకు ఆమె అంగీకరించారు. కచ్చితంగా బాలకృాఎష్ణ, నయనతార జోడీ మరోసారి ప్రేక్షకుల్ని అలరిస్తుంది. ఈ నెలాఖరున లాంఛనంగా షూటింగ్ ప్రారంభించి, జూలై నెలాఖరు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్తాం అని ఆయన చెప్పారు.

ఫ్యాక్షన్ నేపథ్యంలో నడిచే ఈ కథలో కె.ఎస్. రవికుమార్ శైలి వినోదంతో పాటు, సెంటిమెంట్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అంశాలు ప్రధానంగా ఉంటాయి. తొలి షెడ్యూల్‌ను తమిళనాడులోని కుంభకోణంలో నిర్వహిస్తారు. 2018 సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనేది నిర్మాత సంకల్పం.

ఎం.రత్నం సంభాషణలు రాస్తున్న ఈ చిత్రానికి గౌతమిపుత్ర శాతకర్ణి ఫేమ్ చిరంతన్ భట్ సంగీతం అందిస్తుండగా, శ్యామ్ కె. నాయుడు ఛాయాగ్రాహకునిగా పనిచేస్తున్నారు. బాలకృాఎష్ణతో మరో చిత్రంలో నటించడానికి నయనతార ఇటీవల తిరస్కరించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ ఇద్దరూల మరోసారి జోడీ కడుతుండటం బాలయ్య అభిమానులను సంతోషపెడుతోంది.

వస్తున్నాయ్..వస్తున్నాయ్..

జగన్నాథ రథచక్రాల్!



జనావళికి శుభం పూచి...జగత్తంత జయిస్తుంది.... మీ స్వప్నం నిజమవుతుంది.. వస్తునాయ్..వస్తున్నాయ్ జగన్నాథ రథచక్రాల్..అంటాడు సమసమాజం కోసం కవిత్వాన్ని శ్వాసించిన మహా కవి శ్రీశ్రీ. అతను కోరుకున్న సమాజం ఇప్పట్లో వస్తుందో రాదో తెలీదు కాని పూరీ జగన్నాధుడి ముందు అంతా సమానమే. రాజూ పేద, బీదా బిక్కి,..సర్వం జగన్నాథం. అందుకే ప్రతి మానవుడు తన జీవన యానంలో ఒక్కసారైనా జగన్నాథుని రథ చక్రాలను తాకి తరించి పోవాలని తపిస్తుంటాడు. ఆ బాల గోపాలం పూరీకి తరలి వస్తారు... జగన్నాధుని చక్ర దర్శనం కోసం..రథయాత్ర కోసం..!

పురాణ ప్రాశస్త్యం..

ఒడిశా రాష్ట్రం..పూరి..మహా పణ్యక్షేత్రం.. దీనికే శ్రీ క్షేత్రం అని మరో పేరు. పేరుకు తగ్గట్లుగానే ఇక్కడ భక్తి సిరులు పూస్తాయి. ఈ దివ్యక్షేత్రంలో పూజలు అందుకుంటున్న జగన్నాధుడి ముదు అంతా సమానమే. రాజైనా, బంటైనా, నిరుపేదైనా, సిరి సంపదలు తులతూగే శ్రీమంతులైనా! పూరి జగన్నాథ క్షేత్రంలోని సంప్రదాయాలన్నీ ఈ సమానత్వాన్నే చాటి చెబుతాయి. 10-11 శతాబ్దం కాలం నుంచి కొనసాగుతున్న స్వామి రథయాత్రలోనూ ఇదే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు.అంతే కాదు బ్రహ్మ పురాణం, స్కంధపురాణం, పద్మపురాణాల్లోను జగన్నాథుని వైభవం, రథ యాత్ర గొప్పదనం గురించి ప్రస్తావించబడింది. హిందువులకు ఎంతో నమ్మకమైన భక్తి యాత్ర ఇది. పాశ్చాత్య దేశాల్లోను ప్రాచుర్యం పొందిందీ జగన్నాధుని రథయాత్ర.

స్థలపురాణం..

8వ శతాబ్దం చివర ఈ ప్రాంతాన్ని పాలించిన గంగా వశంపు రాజు రెండవ మహాశివగుప్త యయాతి ఈ ఆలయాన్ని కట్టించాడని ప్రతీతి. కాని కొందరు చరిత్ర కారులు మాత్రం 12వ శతాబ్దంలో ఇదే వంశానికి చెందిన చోడ గంగదేవ నిర్మించినట్లు చెబుతారు. అది అటుంచితే ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించిన ఒక పురాణ కథ ప్రచారంలో ఉంది. ఇంద్రద్యుమ్న మహారాజు మొట్ట మొదట ఈ ఆలయాన్ని నిర్మించాడని అంటారు. ఆ రాజుకు స్వామి అస్పష్టంగా కనిపించేవాడట. దీంతో స్వామి ఇక్కడే ఎక్కడో దగ్గరలోనే ఉన్నాడని విశ్వసించిన రాజు, అది తెలుసుకోమని కొందరిని నియమించాడట. అలానియమించిన వారిలో విద్యాపతి అనే యువ బ్రాహ్మణుడు, అన్వేషణలో భాగంగా విశ్వావసు అనే ఓతెగకు చెందిన రాజు వద్ద అడవిలో అతిథిగా ఉన్నాడు. ఆ సమయంలో విశ్వావసు కూతురు లలిత, విద్యాపతి ప్రేమించుకుంటారు. వారికి వివాహం జరుగుంతుంది. కొంత కాలానికి విద్యాపతి, తన మామ విశ్వావసు రహస్యంగా ఒక దేవున్ని కొలుస్తున్న విషయం తెలుస్తుంది. తన అర్ధాంగి లలిత ద్వారా విశ్వావసు ఆరాధించే దేవుడున్న గుహను తెలుసుకుంటాడు. అలా ఆ గుహలోకి వెళ్లిన విద్యాపతికి అక్కడ కొలువైన స్వామిని చూడడంతో తన అన్వేషణ ఫలించినట్లు, ఆ దేవదేవున్ని అక్కడే కనుకొన్నట్లు అతనికి స్ఫురిస్తుంది. అనంతరం ఓరోజు గుహలోని మూర్తిని దొంగిలించి పూరీ చేరుకుంటాడు. అయితే అది రాజాజ్ఞ ప్రకారమే జరిగింది కాబట్టి, మూర్తిని దొంగిలించినందుకు విశ్వావసుకు, ఇంద్రద్యుమ్న మహారాజు క్షమాపణ కోరగా, పూరిలో ఆ విగ్రహ ప్రతిష్టకు విశ్వావసు అంగీకరిస్తాడు. కాని ఆరోజు రాత్రి శ్రీమహా విష్ణువు రాజు కలలో కనిపించి, చాంకీ నది తీరానికి ఒక కొయ్య కొట్టుకు వస్తుందని, దానిని విగ్రహాలుగా మలచమని ఆజ్ఞాపించాడట. స్వామి చెప్పినట్లుగానే నదీతీరంలో దొరికిన కొయ్యను విగ్రహాలుగా మలిచేందుకు ఎవరూ ముందుకు రాలేదట. దీంతో విశ్వకర్మ మారు వేషంలో వచ్చి తాను విగ్రహాలు చేస్తానని అంగీకరించాడట.కాని తాను తలుపులు మూసుకుని విగ్రహాలు తయారు చేస్తానని, పని పూర్తయ్యేవరకు ఎవరు ఆటంకం కల్గించ వద్దని షరతు విధిస్తాడు.రాజు అంగీకరిస్తాడు. విశ్వకర్మ పని మొదలు పెట్టి 15రోజులు గడిచిన తర్వాత, లోపల ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ఉత్సుకతతో రాజు తలుపులు తెరిపిస్తాడు. అప్పటికి విగ్రహాల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. మారువేశంలో ఉన్న విశ్వకర్మ మాయం అవుతాడు. దీంతో అసంపూర్తిగా ఉన్న విగ్రహాలనే రాజు ఆలయంలో ప్రతిష్ఠించారని అంటారు. అందుకే ఇప్పటికి జన్నాధుడు అదే రూపంలో దర్శనం ఇస్తున్నాడని స్థలపురాణం చెబుతోంది.

ప్రత్యేకత..

ప్రపంచంలోని ఏ హిందూదేవాలయంలో లేని ప్రత్యేకత పూరి జగన్నాధుని క్షేత్రంలో ఉంది. ఏ హిందూ దేవాలయంలోనూ గర్భగుడిలోని మూల విరాట్టును కదిలిం చరు. ఉత్సవాలు, ఊరేగింపుల్లో ఉత్సవ మూర్తులను నియోగిస్తారు. కాని పూరీ క్షేత్రంలో మాత్రం మూల విరాట్టే రథాన్ని అధిరోహించి ఊరేగుతారు. పూరి జగన్నాథ ఆలయంలో మాత్రం రథయాత్ర రోజు బలభద్ర, సుభద్ర సమేతంగా జగన్నాధుని మూల విరాట్టులనే ఊరేగించడం ఆనవాయితీ. ఇక రథయాత్రలో కలియుగ దైవం వెలసిన తిరుమమలో సైతం ఒకే రథాన్ని వాడుతారు. అయితే పూరీలో మాత్రం ప్రతి ఏట కొత్తరథాన్ని వినియోగించడం ఇక్కడి ప్రత్యేకత. శతాబ్దాలుగా ఇక్కడి సంప్రదాయాల్లో ఇసుమంత తేడా రాకపోవడం మరో ప్రత్యేకత.

ఆషాఢ శుద్ధ తదియ. పూరీలో పండుగ రోజు..కాదు కాదు ప్రపంచ వ్యాప్తంగా జగన్నాధుని భక్తులకు పండుగ రోజు. ఆరోజు పూరీలో భక్తజన ప్రవాహం వెల్లువెత్తుతుంది. జయజయ ధ్వానాలతో పూరీ వీధులు మార్మోగుతాయి. గర్భాలయంలో రత్నపీఠంపై ఏడాది పొడుగునా కొలువై ఉండే జగన్నాధుడు రథారూఢుడై, పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తాడు. స్వామి సుందర నగుమోము కాంచి భక్తులు మైమరిచి పోతారు. ఆసేతు హిమాచలం జగన్నాథ మయం అవుతుంది.

రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు..!

రథయాత్రకు రెండు నెలల ముందు నుంచే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు మొదలవుతాయి. వైశాఖ శుద్ధ విదియ నాడు రథ నిర్మాణానికి ఏర్పాట్లు చేయమని పూరీ రాజు ఆదేశిస్తారు. వైశాఖ శుద్ధ తృతీయ అంటే అక్షయ తృతీయ రోజు రథ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. అదే సింహాచలేశుని చందనోత్సవం జరిగే రేజు. రైతులు వ్యవసా పనులకు అదే రోజు శ్రీకారం చుడతారు. రాజాజ్ఞతో రథానికి అవసరమైన వృక్షాలను ఎంపిక చేసుకుని, 1072 ముక్కలుగా నరికి పూరీకి తరలిస్తారు. 125 మంది రథనిర్మాణం పనులు ప్రారంభిస్తారు. 1072 వృక్ష భాగాలను మళ్లీ 2188 ముక్కలుగా ఖండిస్తారు. వాటిలో 832 ముక్కలను జగన్నాధుని రథం కోసం, 763 ముక్కలను బలభద్రుని రథం కోసం, 593 ముక్కలను సుభద్ర రథం తయారిలో వినియోగిస్తారు. రథ నిర్మాణ ప్రక్రియ రెండు నెలలు కొనసాగుతుంది. ఆశాఢ శుద్ధ పాడ్యమి నాటికి మూడు రథాలు రెడీ అవుతాయి. జగన్నాధుని రథాన్ని నందిఘోష అంటారు. ఇది 16 చక్కాలతో 45 అడుగుల ఎత్తు ఉంటుంది. ఎర్రని చారల పసువు పస్త్రంతో నంది ఘోషను అలంకరిస్తారు. బలభద్రుని రథాన్ని తాళ ధ్వజం అంటారు. దీని ఎత్తు 44 అడుగులు, పద్నాలు చక్రాలు కల్గి ఉంటుంది. ఎర్రని చారలున్న నీలి వస్త్రంతో తాళధ్వజంతో అలంకరిస్తారు. ఇక సుభద్రాదేవి రథాన్ని పద్మధ్వజం అంటారు. దీని ఎత్తు 43 అడుగులు. దీనికి 12 చక్రాలు ఉంటాయి. ఎర్రని చారలున్న నలుపు వస్త్రంతో పద్మధ్వజాన్ని అలంకరిస్తారు. ఇక వాటిని లాగేందుకు ప్రతి రథానికి 250 అడుగుల పొడవు,ఎనిమిది అంగులాల మందం ఉండే తాళ్లను కడతారు. ఆలయ తూర్పు దిక్కున ఉండే సింహద్వారానికి ఎదురుగా ఉత్తరాభి ముఖంగా వాటిని నిలబెడతారు.

విదియ..శుభగడియ....

జగత్తు మొత్తం ఎదురు చూసే శుభగడియ... జగనాధుడు ఊరేగే ఆశాఢ శుద్ధ విదియ. ఆరోజు పూజారులు మేళతాళాలతో గుడిలోకి వెళ్లి ఉదయకాల పూజాదికాలు పూర్తి చేస్తారు. శుభముహూర్తం ఆసన్నం కాగానే రత్నవేదికపై కొలువై ఉన్న మూలవిరాట్టులను కదిలిస్తారు. మంగళవాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలోని ఆనంద బజారు, అరుణ స్తంభం మీదుగా ఊరేగిస్తూ బయటకు తీసుకువస్తారు. అయితే ఒకే సారి మూడు మూల విరాట్టులను తీసుకురారు. మొదట ఐదున్నర అడుగులు ఎత్తున్న బలభద్రుని విగ్రహాన్ని తీసుకువచ్చి తాళ ద్వజంపై అధిరోహింప చేస్తారు. ఆతర్వాత సుభద్రా దేవి విరాట్టును తీసుకు వచ్చి, పద్మధ్వజం మీద అధిరోహింప చేస్తారు. ఇక చివరగా మనం వేయికళ్లతో ఎదురుచూసే ఐదు అడుగుల ఏడు అంగుళాల ఎత్తున్న జగన్నాధుని విగ్రహాన్ని తీసుకు వచ్చి నంది ఘోషపై కూర్చుండ బెడతారు. ఈ సమయంలో భక్తులు పారవశ్యంతో చేసే జయజయ ధ్వానాలతో ఆప్రాంతం మార్మోగుతుంది. ఇక్కడ మరో విశేషం ఉంది. ఈ మూడు విగ్రహాను తీసుకువచ్చే వారని దైత్యలు అంటారు. ప్రద్యుమ్న మహారాజు కంటే ముందే జగన్నాధున్ని నీలమాధవుని రూపంలో అర్చించిన సవర తెగ రాజైన విశ్వావసు వారసులే దైత్యలు. ఆలయ సంప్రదాయం ప్రకారం మూల విరాట్టులను గుడి నుంచి బయటకు తీసుకువచ్చి రథాలపై ప్రతిష్టించే అర్హత వీరికి మాత్రమే ఉంటుంది.

విశ్వాసాలు-విశేషాలు

జగన్నాధుడి ముందు అంతా మానమే. ఒక్క రథయాత్ర రోజు మినహా మిగతా అన్ని వేళల్లో ఆలయ ప్రవేశం ఉంటుంది. ఆలయంలోకి హిందువులకు మాత్రమే ఆలయ ప్రవేశం ఉంది. ఇక రథయాత్ర రోజు ఆలయం వెలుపల ఎలాంటి ఆటంకాలు ఉండవు. మామూలు రోజుల్లో ఆలయంలోని విగ్రహాలకు అతి చేరువగా వెళ్లి దర్శనం చేసుకోవచ్చు. ఆలయం లోకి వెళ్లేటప్పుడు సింహద్వారం వద్ద వినిపించని సముద్ర ఘోష, స్వామి దర్శనం చేసుకుని తిరిగి వస్తుంటే స్పష్టంగా వినిపిస్తుందని భక్తులు అంటారు. రథయాత్ర రోజు జగన్నాధుని రథం ఒక పట్టాన కదలదని, స్వామి అనుమతి వచ్చాకే కదులుతుందని భక్తుల విశ్వాసం. వేలాది మంది పట్టి లాగినా కదలక పోవడం, కొద్ది మంది లాగిన కదలడం ఇందుకు నిదర్శనంగా భక్తులు విశ్వసిస్తారు. ఇక బంగాళఖాత తీరంలో పగలు, రాత్రి గాలి వీచే దిశలకు వ్యతిరేకంగా గాలి వీచడం స్వామి మహిమగా భక్తులు విశ్వసిస్తారు. ఇక గర్భగుడి మీదు నుంచి పక్షులు ఎగరక పోవడం క్షేత్ర మహిమకు మరో నిదర్శనం.



రాజు, బంటు సమానమే!

జగన్నాధుని ముందు రాజు, బంటూ తేడాలుండవు. అంతా సమానమే. ఇది యుగయుగాలుగా వస్తున్న సంప్రదాయం. జగన్నాధుని చెంత కొనసాగుతోంది. బలభద్ర, సుభద్ర, జగన్నాథ స్వామి మూలవిరాట్టులు రథారూఢులై యాత్రకు సిద్ధంగా ఉన్నతర్వాత, పూరీ సంస్థానాధీశులు అక్కడకు చేరుకుంటారు. స్వామికి నమస్కరించి, రథం పైకి ఎక్కి, స్వామి ముంగిట బంగారు చీపురుతో శుభ్రం చేస్తారు. స్వామిపై గంధపు నీళ్లు చల్లుతారు. అనంతరం రథం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేస్తారు. ఇలా బలభద్రుడు, సుభద్ర రథాల చుట్టు ప్రదక్షిణలు చేస్తారు. దీంతో రథయాత్రకు సర్వం సిద్ధమైట్లే. అనంతరం జగన్నాథుని రథంపై ఉంటే ప్రధాన పండా (పూజారి) ఆజ్ఞరాగానే, కస్తూరి కల్లాపి చల్లి, హారతిచ్చి, జై జగన్నాథా అంటూ రథాన్నిలాగుతారు. అలా లక్షలాది భక్తజన సందోహం మధ్య జగన్నాధుని రథం అంగుళం అంగుళం చొప్పున నెమ్మదిగా ముందుకు సాగుతుంది. మధ్యలో ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగే ప్రసక్తే ఉండదు. చక్రాల కింద ఎవరైనా పడినా రథం ఆగదు. ఇలా రథం సాగడాన్ని ఘోషయాత్ర అంటారు. ఇలా మొదలైన రథయాత్ర గుడికి మూడు మైళ్ల దూరంలో ఉన్న గుండీచా గుడికి చేరుతుంది. ఇందుకోసం 12 గంటల సయం పడుతుంది. ఆరాత్రి మూలవిరాట్టులు రథంలోనే విశ్రాంతి తీసుకుంటారు. మరుసటి రోజు ఉదయం మేళతాళాలతో గుండీచా గుడిలోకి తీసుకొని వెళతారు.

జగన్నాధుని అతిథి గృహం..

గుండిచా ఆలయం విషయానికి వస్తే ఇది పూరీ జగన్నాధ ఆలయం నిర్మించిన ప్రద్యుమ్న మహారాజు భార్య గుండిచా నిర్మించింది. రాజు జగన్నాధునికి ఆలయం నిర్మించిన సయంలోనే సుభద్ర, బలభద్రుని కోసం జగన్నాథ గుడికి మూడు మైళ్ల దూరంలో గుండిచా ఈ గుడిని నిర్మింప చేసిందట. అందుకే దీనికి గుండిచా దేవి గుడి అనిపేరు వచ్చింది. రథయాత్రలో భాగంగా మూలవిరాట్టులను ఇక్కడకు తీసుకు వచ్చి, గుండిచా దేవి పేరిట ఆతిథ్యం ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. ఒకవిధంగా చెప్పాలంటే గుండిచాదేవి ఆలయం జగన్నాథుని అతిథి గృహం అన్నమాట. ఇక అసలు విషయానికి వస్తే......వారం రోజులు పాటు గుండీచా ఆలయంలోనే బలభద్రుడు, సుభద్ర సమేత జగన్నాథుడు ఆతిథ్యం స్వీకరిస్తారు. అనంతరం దశమి రోజు తిరుగు ప్రయాణం అవుతారు. దీనినే బహుదా యాత్ర అంటారు. ఆరోజు మధ్యాహ్నం వరకు ప్రదాన ఆలయానికి రథాలు చేరుకుంటాయి. కాని ఆ రాత్రికి రథంలోనే మూలవిరాట్టులు విశ్రమిస్తారు. మరుసటి రోజు అంటే ఏకాదశి రోజు సునావేష అనే వేడుకు జరుగుతుంది. ఆరోజు స్వామి వార్లను బంగారు ఆభరణాలతో అలం కరిస్తారు. ఈ వేడుకను చూసేందుకు భక్తులు బారులు తీరుతారు. ఇక ద్వాదశి రోజు మూల విరాట్టులను రథం మీది నుంచి ఊరేగింపుగా గర్భాలయంలోకి తీసుకెళ్లి రత్న సింహాసనం పై ప్రతిష్ఠింప చేస్తారు. దీంతో జగన్నాథ రథయాత్ర మహోత్సవం పూర్తి అవుతుంది. యాత్ర పేరిట మూలవిరాట్టులు లేక, జవజీవాలు లేని జగన్నాథ ఆలయం మూలవిరాట్టుల ప్రవేశంతో తిరిగి కొత్త కళను సంతరించుకుంటుంది.



విశ్వాసాలు-విశేషాలు

జగన్నాధుడి ముందు అంతా మానమే. ఒక్క రథయాత్ర రోజు మినహా మిగతా అన్ని వేళల్లో ఆలయ ప్రవేశం ఉంటుంది. ఆలయంలోకి హిందువులకు మాత్రమే ఆలయ ప్రవేశం ఉంది. ఇక రథయాత్ర రోజు ఆలయం వెలుపల ఎలాంటి ఆటంకాలు ఉండవు. మామూలు రోజుల్లో ఆలయంలోని విగ్రహాలకు అతి చేరువగా వెళ్లి దర్శనం చేసుకోవచ్చు. ఆలయం లోకి వెళ్లేటప్పుడు సింహద్వారం వద్ద వినిపించని సముద్ర ఘోష, స్వామి దర్శనం చేసుకుని తిరిగి వస్తుంటే స్పష్టంగా వినిపిస్తుందని భక్తులు అంటారు. రథయాత్ర రోజు జగన్నాధుని రథం ఒక పట్టాన కదలదని, స్వామి అనుమతి వచ్చాకే కదులుతుందని భక్తుల విశ్వాసం. వేలాది మంది పట్టి లాగినా కదలక పోవడం, కొద్ది మంది లాగిన కదలడం ఇందుకు నిదర్శనంగా భక్తులు విశ్వసిస్తారు. ఇక బంగాళఖాత తీరంలో పగలు, రాత్రి గాలి వీచే దిశలకు వ్యతిరేకంగా గాలి వీచడం స్వామి మహిమగా భక్తులు విశ్వసిస్తారు. ఇక గర్భగుడి మీదు నుంచి పక్షులు ఎగరక పోవడం క్షేత్ర మహిమకు మరో నిదర్శనం.

ఆకలి అనేది ఉండని జగన్నాథం

జగన్నాధుడికి అన్న ప్రసాదం ప్రీతికరం. అందుకే జగన్నాథంలో ఆకలి అనేది ఉండదంటారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వంటశాల ఇక్కడి విశిష్టతల్లో ఒకటి. మట్టి కుండల్లో ఇక్కడ ప్రసాదం తయారు చేస్తారు. కట్టెల పొయ్యిలపై మట్టి కుండలను ఒకదానిపై ఒకటి ఉంచి ప్రసాదాలు చేస్తారు. పైన ఉంచిన చిన్న కుండలోని ప్రసాదం ఉడికిన తర్వాత అన్నింటిని దించివేస్తారు. అయినా అన్ని కుండల్లోని ప్రసాదం ఒకే విధంగా ఉడకడం విశేషం. ఇక కుండలను ప్రసాదాల తయారిలో ఒక సారి మాత్రమేవాడుతారు. రెండో సారివాడరు. తయారు చేసిన ప్రసాదాలను జగన్నాధుడు, బలభద్రుడు, సుభద్రలకు నివేదించినప్పటికి, అక్కడే ఉండే విమలా దేవికి వేద్యం పెట్టిన తర్వాతే దానిని ప్రసాదంగా పరిగణిస్తారు. ప్రసాదాల తయారీ సంప్రదాయాన్ని 12వ శతాబ్దంలో పూరీ మహారాజు యయాతి కేశహరి ప్రారంభించినట్లు ఆధారాలున్నాయి.

అలనాటి అందాల తారలు



అందంతోనే కాకుండా తన అమాయకపు చూపులతో ఆకట్టుకునే నాటి అందాల తారల్లో నటి భానుప్రియ ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. రాజమండ్రి సమీపంలోని రంగంపేట విలేజ్‌లో జన్మించిన భానుప్రియ 1983లో మెల్లు పెసుంగల్ తమిళ చిత్రంతో తెరంగ్రేటం చేశారు. అదే సంవత్సరంలో తెలుగులో కూడా సితార సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఆ తరువాత దాదాపు151 చిత్రాల్లో నటించి మెప్పించారు. దాదాపు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడతో పాటు బాలీవుడ్‌లోని టాప్ హీరోలందరితో నటించారు భానుప్రియ. తెలుగులో అప్పటి స్టార్ హీరోలు అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణంరాజు, శోభన్‌బాబు, చిరంజీవి, బాలకృష్ణ, సుమన్, భానుచందర్, చంద్రమోహన్, మోహన్‌బాబు, రాజేంద్రప్రసాద్, నరేశ్, అర్జున్, రాజశేఖర్, మురళీమోహన్, వెంకటేష్ వంటి అగ్ర హీరోలందరితో నటించి తనదైన మార్క్‌ను సంపాదించారామె. 1998 జూన్ 14న హైదరాబాదీ అయిన ఆదర్శ్ కుషాల్‌ను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీళ్ళకు అభినయ అనే కూతురు ఉంది. 2005లో ఆదర్శ్ కుషాల్ నుండి విడాకులు తీసుకుని తన కూతురుతో ప్రస్తుతం సినిమాల్లో నటిస్తూ తన కూతురు అభినయతో చెన్నైలో ఉంటున్నారు భానుప్రియ. తను నటించిన స్వర్ణకమలం చిత్రానికి గానూ 1988లో ఉత్తమ నటిగా , అలాగే అదే చిత్రానికిగానూ ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డును అందుకున్నారు. 1996లో వచ్చిన పెదరాయుడు చిత్రానికి గానూ సినిమా ఎక్స్‌ప్రెస్ అవార్డును అందుకున్నారు. అలాగే 2002లో లాహిరి లాహిరి లాహిరిలో చిత్రానికి గానూ ఉత్తమ సహాయనటిగా, 2005లో చత్రపతి సినిమాకు గానూ ఉత్తమ సహాయనటిగా నంది అవార్డును అందుకున్నారు భానుప్రియ.



తెలుగు సినిమా రంగంలో అలనాటి అందాల తారల్లో శోభన ఒకరు స్వతహా కేరళ భామ అయినప్పటికీ తెలుగులో కూడా చక్కని అభినయం, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుని తనదైన ముద్ర వేసుకున్నారు అలనాటి అందాల తార శోభన. యాక్టర్‌గా, డ్యాన్సర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, మృదంగం ప్లేయర్‌గా, స్టేజ్ పర్‌ఫార్మర్‌గా అనేక కోణాల్లో తనలోని బహుముఖ ప్రజ్ఞను చాటారు శోభన. 1984లో ఏప్రిల్ 18 అనే మలయాళ సినిమాతో తెరంగ్రేటం చేసిన శోభన 1982లో తెలుగులో భక్త ధృవ మార్కండేయతో నటిగా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తరువాత రుద్రవీణ, అభినందన, కోకిల, అల్లుడు గారు, నారీ నారీ నడుమ మురారీ, రౌడీ అల్లుడు, రౌడీ గారి పెళ్ళాం, అప్పుల అప్పారావు, ఏప్రిల్ ఒకటి విడుదల, కీచురాళ్ళు, రెండిళ్ళ పూజారి, నిప్పురవ్వ, రక్షణ తదితర చిత్రాల్లో నటించి మెప్పించారు. 2006లో వచ్చిన గేమ్ ఆమె నటించిన చివరి చిత్రం. శోభన చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, సుమన్, మోహన్‌బాబు, రాజేంద్రప్రసాద్ తదితర అగ్ర హీరోలందరితో నటించారు. 2006లో కేరళ సంగీత నాటక అకాడమీ నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. అలాగే 1993, 2001లో ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాలు అందుకున్నారు. 2014లో జాతీయ పురస్కారం కళారత్న అవార్డ్‌ను అందుకున్నారు.

ఈ వారం కథ

గతవారం తరువాయి

మొదటి రోజునుంచే జింతేందర్ రెడ్డితో మోహిని కలువుగోలుగా మసలుకుంటాంది. ఆమె చలాకి తనానికి జింతేందర్ రెడ్డి మనసు కాస్త చలించి పోయింది. గా విషయాన్ని చాల సుళువుగా పసి గట్టింది మోహిని. అది తనకు బలం అనుకుంది. రోజురోజుకు తన చేష్టలతో మరింత కవ్వించింది. ఆమె ప్రతి చర్యా జింతేందర్ రెడ్డిని రెచ్చగొట్టినట్టుగా ఉండేది. ఎంతటి వారలైనా కాంతదాసులే అన్నట్టు జింతేందర్ రెడ్డి ఆమె వలపుల వలల పడక తప్పలేదు.

రమాకాంత్‌కు ఏరియా సేల్స్ ఆఫీసర్‌గా ప్రమోషన్ ఇప్పించింది. తదను గుణంగా జీతం పెరిగింది. నెలకు మూడు వారాలు ఆయనకు టూర్లే. మోహిని ఎత్తుగడ ఫలించింది. దాంతో మోహిని జింతేందర్ రెడ్డిలకు ఆడిందే ఆట, పాడిందే పాట అయింది. ఆఫీసే రాసలీలకు ఆలవాలమైంది. రాత్రి పార్టీలకు

బి.కాం చదివిన తనూ ఇంట్ల రికాం ఉండుడెందుకని, బయటకు పోయి వ్యాపకాలు, వ్యాపారాలు పెంచుకోవాలని అనుకుంది మోహిని. గతంలో మహిళా శిశు సంక్షేమ శాఖల డేయిలీ వేజెస్ మీద పని చేసింది మోహిని. మల్లీ మహిళా వాలంటీర్ పోస్టులకు ప్రకటన వచ్చింది. తనూ అప్లై చేద్దామని వనజ కాడికి వచ్చింది. ఐసిడిఎస్ ల మహిళా శిశు సంక్షేమ అభివఎద్ధి అధికారిగా పనిచేస్తాంది వనజ. వరసకు



కాసుల జ్ఞానం

– ప్రొఫెసర్. ప్రభంజన్ యాదవ్, ఐఐఎస్

ఆమె ఇల్లు నిలయమైంది. జింతేందర్ రెడ్డి తన ఇంటిని దాదావు మరిచి పోయిండు. మోహిని జిత్తులు పారినై. వాళ్ల అన్యోన్యం ఆలుమగల అనుబంధాన్ని మించి పోయింది. జింతేందర్ రెడ్డి కాడ అమిరినకాడికి డబ్బు గుంజింది మోహిని. వాళ్ల కామకలాపాలు ఆ నోటా ఈ నోట జింతేందర్ రెడ్డి భార్య సావిత్రికి, మోహిని భర్త రమాకాంత్ రెడ్డికి తెలిసిపోయింది. రెండు కుటుంబాల్లో గొడవలకు దారితీసింది. రమాకాంత్, మోహిని ఉద్యోగాలు ఊడినై. ఆలుమగల మధ్య గొడవలు రోజు రోజుకు పెరిగినై. చిలికి చిలికి చివరికి విడాకులైనై. వీలైనన్ని విధాలుగా మొగన్ని ఇబ్బంది పెట్టింది మోహిని.

నిజానికి మోహినికి డబ్బు పిచ్చి. ఆమె పుట్టింది ఎక్కువ కులంలో. కానీ వాళ్ళది చాల బీద కుటుంబం. తల్లిదండ్రులిద్దరూ అవిటి వాళ్ళు. తల్లి సుశీలకు కుష్టువ్యాది. తండ్రి జానారెడ్డికి గూని. ఏదో సర్కార్ ఇచ్చే పించన్తో కాలం ఎల్లదీస్తాండ్లు. మోహినికి బాల్యం నుంచే గది నచ్చలె. పక్కింటి టీచర్ పిల్లలు పద్మతో మహేశ్‌తో ఎప్పుడూ తను పోల్చుకునేది. పేదరికంలో ఉన్న తన తల్లిదండ్రులను తిట్టుకునేది. బడిలో తన సీనియర్ అయిన పద్మ డ్రెస్సెస్ చూసి అసూయ పడేది. పద్మకు చిన్నగైన పాత డ్రెస్సులు తనకు ఇమ్మని సిగ్గు విడిచి అడిగేది. కాలేజీకి వచ్చేసరికి ఇతర ఖర్చులకు, షోకులకు డబ్బు కోసం యుక్త వయసులో ఉన్న మహేష్ ను ట్రాప్ చేసింది. గట్ల డబ్బు కోసం మగపిల్లలతో, కొంతమంది టీచర్లతో కూడా చనువుగా ఉండేది.

మోహిని చిల్లర తిరుగిల్లు గమనించిండు ఆమె మేనమామ శ్రీరాంరెడ్డి. ఉన్న ఊల్లె పరువు తీస్తుందని హైదరాబాద్‌కు తీసుకొచ్చిండు. బి.కాం చదివిన మోహినికి ఒక ప్రైవేటు ఆఫీస్ లో టైపిస్ట్ ఉద్యోగం పెట్టిచ్చిండు శ్రీరాంరెడ్డి. వారం తిరుగక ముందే అక్కడే పనిచేస్తున్న దూరపు బంధువు, అందగాడు అయిన రమాకాంత్ రెడ్డిని వలలో వేసుకుంది. వీక్ ఎండ్స్ లో సినిమాలకు, షికారులకు, పబ్ లకు పోవుడు అలవాటైంది. మూన్నేళ్ళు కాకముందే తనకు కడుపొచ్చిందని రమాకాంత్ రెడ్డికి చెప్పింది. తనను పెండ్లి చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. అందుకు రమాకాంత్ రెడ్డే బాద్యుడని ఉత్తరం రాసి మరీ చస్తానని బ్లాక్ మెయిల్ చేసింది. గత్యంతరం లేక యాదగిరిగుట్ట మీద పెండ్లి చేసుకున్నడు. ఒక బిడ్డ పుట్టింది. అక్కడి నుంచి రమాకాంత్ రెడ్డిని పైసల కోసం రాచిరంపాన పెట్టింది. విలసాలకోసం విలవలకు పాతరేసింది. వలపులనే ఎరగా చూపి పరపురుషులను ఆకర్షించి పైస సంపాదించాలని ఆలోచన చేసింది. అత్యాశ కొంపకు చేటు అన్నట్టు ఆలుమగల మధ్య గొడవలకు దారి తీసింది. చిలికి చిలికి పెండ్లి పెటాకులై, విడాకులకు దారితీసింది.

గట్ల నాలుగేండ్ల సందీ పదకొండేండ్ల బిడ్డ సుజాతతో మోహిని తల్లిగారింట్లనే తిష్టవేసింది. పెండ్లికి ముందున్న పాత పరిచయాల కొనసాగింపుతో పాటు, కొత్త కొత్త పరిచయాల వేట మొదలైంది. అందొచ్చిన ప్రతి అవకాశాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటాంది. పరాయి మొగోళ్లు ఇంటిదాకొచ్చి ముచ్చట పెట్టుడు రోజురోజుకు పెరిగి పోయింది. వారించిన అన్నవదినలతో కయ్యానికి దిగింది. అంతటితో ఆగకుండా వదిన మీద అభాండాలేసింది. చివరికి అన్నవదినలు ఇల్లువదిలి పట్నం బతుక పోవాల్సి వచ్చింది. తన తల్లి సుశీలతో కలిసి రచించిన వ్యూహం ఫలించినందుకు మోహిని తనను తానే మెచ్చుకుంది. తెలివంటే తనదే అనుకున్నది.

మోహినికి మేనత్త.

ఆ ఏందే పిల్లా. ఏమో గట్లా చిల్లర మల్లర తిరుగుతవ్. ఎందుకే? కాళ్లజేతుల ఓ ఆడపోరి ఉంది. రేపో మాపో సమర్త అయ్యేటట్లు ఉంది. ఎవ్వణ్నో ఒకణ్ని చూసుకొని మారుమానం పోరాదే అని హితం చెప్పింది వనజ.

రంకే సాగుతాంటే, ఇంకా పెండ్లేందుకే పెద్దత్త అని మోహిని నవ్వుతూ వ్యంగ్యంగా అంది.

నీ బిడ్డ ఎదుగుతాంది. నీ ఎవ్వారం చూసి అది నేర్చుకుంటె ఎట్లనే? అంటూ ముక్కు మీద వేలేసుకుంది వనజ.

చెడిపోని వాళ్లని చెడప కూడదని నీతి వాక్యాలు వల్లించనీకి, నేనేమైనా గురజాడ కన్యాశుల్కం నాటి మధురవాణినా? కాదు. మాడ్రన్ లేడిని! మాయలాడిని. వగల పడే వన్నెలాడిని తన గొప్పతనం గురించి చెప్పుతాంది మోహిని.

అయితే...! అనుకుంటా నోరేల్లపెట్టింది వనజ.

కట్టూ బొట్టు మార్చిన. ఆకట్టుకునుడు నేర్చిన. అందాలను ఆరబోస్త. వయసు,

> నెలకు లక్షకు పైన జీతం, నిబద్ధత గల రచయిత సమాజంల మంచి పేరున్న జ్ఞానేశ్వర్ తో కూడా కలిసి ఉండలేక పోతివి. అక్రమ కేసులు పెట్టి సతాయిస్తుంటివి. ఎందుకే పాపం ఆయన్ని వదిలేయ్ అని ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మీద జాలి చూపించింది వనజ.
> వదలకపోతే ఒక్కన్నే పట్టుకొని ఉంటె, నా కాసుల పంట పండేదెట్ల అత్తా అని అతి తెలివిగా తిప్పుకుంట అంది.
> బట్టలను మార్చినట్టు భర్తలను మారిస్తే ఎట్లనే పిల్ల అని పెద్దరికాన్ని ప్రదర్శించింది వనజ.
> మార్పు సహజం అత్త. కాలంతో పాటు మనిషి వేషం మారింది. భాషా మారింది. గా మార్పులు చేయాల్సిన బాధ్యత మన ఆడోళ్ల పైనే ఎక్కువుంది అని ఆరిందాల చెప్పుతాంది మోహిని.
> అవునా! భాష కూడా మారుస్తావా! అని ఆశ్చర్యంతో వనజ నోరేల్లపెట్టింది.
> అవును భాష మన ఆడవాళ్ళ సొత్తు. అందుకే మాతఎ భాష అంటరు. పితఎస్వామ్యం ఉన్నా, పితఎభాష అనరు కదా!
> భలే చెప్పినవ్ మోహిని. కాని ఆడది అబల అంటరు కదా అని సంశయం వెలిబుచ్చింది వనజ.

ఎత్తు పొంపులనే ఎరగా వేస్త. వగల మాటల వల వేస్త. వయ్యారాలతో మాయ చేస్త. నా వన్నెచిన్నెలతో నవ్విస్త. కన్ను గీటి కవ్విస్త. ఎంతటోణ్ణి అయినా ఎర్రోణ్ణి చేస్త. రెచ్చగొడితే సచ్చినట్టు కాంతదాసుడు కానోడెవ్వడు! అంటూ గర్వంగా చెప్పుక పోతాంది మోహిని.

అవున్లే. ఆడదాన్ని చూసినా, అర్థమ్ము చూసినా బ్రహ్మకైనా పుట్టు రిమ్మ తెగులు అని తాత్విక ధోరణిల తనలోతానే అనుకున్నది వనజ.

కులం, మతం అంతా ట్రాష్. ఆయి లేదు, బాయి లేదు. వాయి వరస అసలే లేదు. ఉన్నది ఒక్కటే. ఆడ, మగ తేడా. ఆడ తోడు కోసం ఆరాట పడని మగోడు ఎవడు? మందు, విందు, పొందు కోసం వెంపర్లాడే వాళ్లున్నంత కాలమూ నాలాంటి ఆడోళ్లకు కాసుల పంటే! అని ఆధునిక సామాజిక పోకడలను వివరించింది మోహిని.

నీకు ఇంత తెలివి ఎట్లొచ్చిందమ్మా. అసలు నీకీ జ్ఞానబోధ చేసిన గురువు ఎవరు? అని ఆశ్చర్యాన్ని వెలిబుచ్చింది వనజ.

నా గురువు గోపయ్య. గాయన మాటలే నాకు ఆదర్శం. నిత్యం అవే జపం. పచ్చిక ఉన్నకాడే పశువు ఉన్నట్టు, పైస ఉన్నకాడనే పడతి ఉండాలే అని హితోపదేశం చేసిండు అన్నది మోహిని.

గరక ఉన్నకాడ గాడిది, అన్నం ఉన్నకాడ ఆడిది ఉండదన్న సామెత విన్నం. కానీ గీ సామెత వినలేదే అని ఆశ్చర్యంతో నోరేల్లపెట్టింది వనజ.

పైసతోనే పరువు, పరపతి, సుఖభోగాలు. జీవితంల ఇంతకన్న ఇంకేం కావాలె అత్తా! అందుకే వయసుల ఉన్నప్పుడే కాస్త కాసులు కూడబెట్టుకో అన్నడు నా గురువు గోపయ్య అని బీరాలు పోతూ చెప్పింది మోహిని.

ఓ హో! భలే ఉపదేశం చేసిండే! అంటూ రెండు చేతులు తిప్పుతూ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చింది వనజ.

అవును. ఆనాడు భారతంల అర్జునుడికి శ్రీకఎష్ణుడు గీతోపదేశం చేస్తే, ఈనాడు నాకు గీ గోపయ్య జ్ఞానోపదేశం చేసిండు అని గొప్పగా చెప్పింది మోహిని.

ఓ హో! గా తెలివితోనేనా ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ నూ బుట్టలేసినావ్ అని మనసుల గతాన్ని గుర్తుచేసుకుంది వనజ.

జ్ఞానేశ్వర్ విశ్వభారతి విశ్వవిద్యాలయంల సామాజికశాస్త్ర విభాగంల ప్రొఫెసర్ గా పనిచేస్తాండు. నిఖారై ్సన మనిషి. నిబద్ధతతో గల వ్యక్తి. నిశితమైన అభిప్రాయాలు ఉన్నవాడు. నిక్కచ్చిగా మాట్లాడుతాడు. పెండ్లైన ఆరెండ్లలో ఇద్దరు కొడుకులు. కానీ భార్యాభర్తలకు పొసగలేదు. భిన్న అభిప్రాయాలు భిన్న ధఎవాలుగా మారినై. ఆయన భార్య సుమతికి తలబిరుసు. అది కాస్త ఎడబాటుకు దారితీసింది. బంధుమిత్రులు నెరపిన మధ్యవర్తిత్వం బెడిసికొట్టింది. ఎడబాటు విడాకులు దారితీసింది. చూస్తుంటే ఐదేండ్లు గడిచినై. కొడుకుల మీద ఉన్న మమకారంతో మల్ల పెండ్లి ఆలోచనే రానీయలేదు జ్ఞానేశ్వర్. కుటుంబ సభ్యుల ప్రతిపాదనలను సున్నితంగా తిరస్కరించిండు.

ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మనసు స్థిమితం చేసుకొని పరిశోధన వైపు దఎష్టి మల్లిచిండు. ఒంటరి తల్లిదండ్రుల పెంపకంల పిల్లల సామాజిక, మానసిక ప్రవర్తనల మార్పులు అనే అంశంపై భారతీయ సామాజికశాస్త్రాల పరిశోధనా మండలి రీసెర్చ్ ప్రాజెక్ట్ మంజూరు చేసింది. ఒంటరి తల్లిదండ్రుల, పిల్లల ఎంపిక కోసం ఐసిడిస్ మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారం అవసరమైంది. ఐసిడిఎస్ ల మహిళా శిశు సంక్షేమ అభివఎద్ధి అధికారి వనజను ఆశ్రయించిండు. ఆమె మోహినిని పరిచయం చేసింది. పరిశోధనల భాగంగా మోహినిని ఇంటర్వ్యూ చేసిండు.


భర్తను వదిలేసినంకా ఒంటరి ఆడదానిగా పిల్లల పెంపకంల ఎదురవుతున్న సమస్యలు వివరంచండి అంటూ స్మార్ట్ ఫోన్ ల వీడియో రికార్డు చేస్తుండు ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్.

భర్తను వదిలేసిన ఆడదానికి ఇన్ని ఇబ్బందులు ఉంటయని నాకు ముందే తెలిస్తే, వాడు ఎంత వెదవైనా, దుర్మార్గుడైనా వాడితోనే కలిసి ఉందును అంటుండగనే మోహినికి కండ్లల్ల నీళ్ళు తిరిగినై.

మిగతా వచ్చేవారం

ప్రేమ కూడా ఒక విద్యలాంటిది. కనుక కష్టపడి ఆ విద్య నేర్చుకోవాలి. -డి.హెచ్.లారెన్స్

